# విలువైనది

గుజ్జెటి గణేష్

అతను వరపుత్రుడు కాదు!

ఋషితుల్యుడు అంతకన్నా కాదు!!

ఉప్పూ కారం తినే రక్తమాంసాలున్న మామూలు మనిషి! పైగా లంపటత్వపు పిపాసల్ని పదిల పర్చుకున్న మగాడు!!

అందుకే... పాతిక సంవత్సరాలుగా కాపాడుకుంటు వచ్చిన శీలాన్ని ఉన్న పళంగా కోల్పోయాడు. అతని ఆశయాల్ని, మనోనిబ్బరాన్ని ఓ లేజవ్వని క్రీగంటి చూపు కాల్చి బూడిద చేసింది. అతని ప్రమేయం లేకుండానే నరాల్లోని ఉడుకు రక్తంలో చలనం పెంచింది. తెలియకుండానే లంపటత్వపు ఆలోచనల్ని నిద్రలేపి వివశుణ్ణి చేసింది.

తత్ఫలితంగానే; అతనిలో త్వరితగతిన పెద్ద మార్పొచ్చింది...

లేజవ్వని క్రీగంటి చూపులకు గురికాని ఈ యవ్వన ప్రాయమెందులకు? సుకుమారి చిగురు పెదవుల తీపిదనాన్ని ఆస్వాదించని ఈ మగ పుట్టుక ఎందులకు? కన్యాస్త్రీ గాఢ పరిష్వంగంలో ఆద మరిచి నిదురించని ఈ జన్మకు సార్థక మేముంది? అసలు సృష్టికి మూల కారణం ప్రేమ ఒక్కటే! ఆ ప్రేమ రాహిత్యమైన జీవితం నిస్సారమైంది! అన్న ఆలోచనలతో సతమతమైపోసాగాడు.

అయినా, అతని ఆలోచనలు అతి త్వరగానే కార్యరూపం దాల్చాయి!

అతని జీవితంలోకి ఓ అందమైన అమ్మాయి ఇల్లాలిగా అడుగు పెట్టింది.

అంతే; పెళ్ళయిన మరునాటి రోజు గత దినాలలోకి తొంగిచూసిన అతనికి — ఆ గడచిన రోజులు చీకటి రాత్రుల్లా, శృతిలేని వాయిద్యాల్లా, పల్లవి లేని పాటల్లా గోచరించి గాఢంగా నిటూర్చాడు.

అయినా, ఆ గడచిన రోజుల్ని ఓ పీడ కలగా త్వరగానే మరిచిపోయాడు. ఇప్పుడు అర్థాంగి అందానికి వ్యామోహ పూరితుడవుతున్నాడు. దినా రాత్రులు సుందర స్వప్నాల్లా గడుపుతున్నాడు. ఆమెను తప్ప యావత్ ప్రపంచాన్నే మరిచి పోయాడు.

ప్రస్తుతం భార్యే సర్వస్వంగా భావించి, భార్యను ముగ్ధమనోహరంగా, అతి సుకుమారంగా, అప్సర కన్యలా అందంగా సృష్టించి తనకు అర్పించినందుకు భగవంతునికి మనస్సులోనే ధన్యవాదాలు తెల్పే వాడు! జీవిత కాలమంతా శ్రీమంతునిగా చెలామణి చేసే ఐశ్వర్యమే నా భార్య అనుకొని గర్వపడేవాడు. ఇంటికి ఎవరైనా అతిథులు వస్తే ఆరోజు భార్యను ప్రత్యేకంగా దగ్గరుండి ముస్తాబు చేసి వారి ముందు నిలబెట్టి మనోమోహకంగా నవ్వుతూ 'చూసారా నా గృహాలంకార కళాఖండాన్ని' అన్న అహంభావంతో పరిచయం చేసేవాడు. వారితో మాట్లాడిన సంభాషణలో అధికశాతం భార్య తాలూకు పొగడ్తలే ఉండేవి.

కాని, అతని ఊహాలను, సుందర స్వప్నాలను పేక మేడల్లా కూల్చేస్తూ, ఇదిగో ప్రపంచమంటూ ఒకటుంది. తినడం త్రాగడం, ప్రేమించడం ప్రేమించబడడం ఇవే కాదు జీవితమంటే — అని గుర్తుచేస్తూ రెండు సంవత్సరాలు తిరక్కుండానే ఓ పాప కెవ్వుమంటు వారి మధ్యన చేరింది.

ఆనందరావు అప్పుడు స్పృహలో కొచ్చాడు. మధురమైన ఊహాలు, భ్రమలు హిమపర్వతంలా కరిగిపోయాయి.

భార్యా భర్తల మధ్య సంతరించుకున్న ప్రేమా, ఆకర్షణలు చిరస్థాయిగా మిగిలపోతాయని, వాటిని ఏ పరిస్థితులు అడ్డుపడి విడదీయలేవని ఇన్నాళ్లూ కలలు కన్నాడు. కానీ, అతని ఊహకు భిన్నంగా ఒక పాప జన్మించి కొన్ని కొత్త ఇబ్బందులు తలెత్తేసరికి ఇరకాటంలో పడ్డాడు. 'ఇదెక్కడి సంతరా బాబూ'. .. అని తలపట్టుకొని ఆలోచనామగ్నుడై ఉండి పోయాడు.

అతనికి పెరిగి పోతున్న ఇంటి బాధ్యతల గురించి ఏమాత్రం బెంగగా లేదు. కానీ, రోజు రోజుకు క్షీణించిపోతున్న భార్య అందచందాల్ని, శరీర హొంపు సొంపుల్ని చూసి మనస్సు చివుక్కుమంటోంది.

దిన దినానికి అతనిలో నిరాశ నిస్పృహలు చోటు చేసుకోసాగాయి. ఏదో తెలియని విరాసక్తి నిద్రాణ ఆలోచనల్ని తప్పుత్రోవ పట్టించసాగింది.

ఇన్నాళ్ళూ భార్య అందాల్ని తనివిదీరా ఆస్వాది స్తూ ఆనందించిన అతనిలో ఇప్పుడు ఎలాంటి స్పందన, భావుకతలు లేవు. భార్య ఓ మాంసప ముద్దలా, కళాకాంతులు లేని శిలాప్రతిమలా అగుపిస్తోంది. ఒకనాడు జీవిత కాలమంతా శ్రీమం తునిగా చెలామణి చేసే ఐశ్వర్యమనుకున్న భార్య ఈరోజు జీవిత వినాశకారిణిగా మారిన శ దేవతలా అగుపిస్తోంది.

ఆవేశం అణచుకోలేక 'తన అందాల రాశిని ఈ స్థితికి తెచ్చింది ఈపాడు సంతానమే' అని కూతుర్ని అసహ్యించుకొని చావ గొడ్తున్నాడు.

అయినా, అతనిలో ఆవేశం, ఆవేదన అం మొందలేదు. పైగా దినదినాభివృద్ధి చెందుతు అతని ఆలోచనల్ని తప్పుత్రోవ పట్టించాయి తత్ఫలితంగా అతనిలో లంపటత్వపు పిపాస తల ఏదో కొత్తదనాన్ని, కొత్త అనుభూతిని చవిచూడ లని ఉవ్విళ్ళూరసాగింది. సుందర స్వప్నంలో అవాస్తవమైన అనుభూతిలాంటి ఆనందాన్ని అను భవించాలని ఆరాటపడసాగింది.

ఆ ఉన్మత్తమే అతనిలో పిచ్చి పిచ్చి ఆలోచనల్ని తరంగితం చేసింది.

అందుకే, భార్య పట్ల ఇంటి కోడి పప్పుతో సమానం అన్న భావన ఏర్పడింది. ఆ భావనతో భార్యను ఏ వారం పదిహేను రోజులకో ముట్టుకునే వాడు. ఆ సమయంలో కూడా అతనిలో పూర్వప ప్రేమ, ఉద్వేగం ఏమాత్రం ద్యోతకమయేవి కావు కేవలం కడుపు మాడి ఆకలితో ఉన్న గుఱ్ఱం ఎండ గడ్డి సైతం మేసినట్లు చకచక తన వే చల్లార్చుకునే వాడు.

అలా పరిస్థితులతో రాజీపడలేక ఆలోచనలతో గుంజాటన పడ్తూ మందగతిన పరిభ్రమిస్తున్న కాలచక్రములో రాత్రులు గడుపుతున్న అతని హఠాత్తుగా ఓ మెరుపులాంటి పరిష్కార మార్గం తట్టింది.

అంతే, ఇక ఏమాత్రం ఇబ్బంది లేకుం రోజుకోరకం కొత్తదనాన్ని అనుభవించవచ్చున ఆనందంతో ఉబ్బి తబ్బిబయాడు ఆనందరావు.

★ ★ ★ ★ ★ ★

పాతిక రూపాయలు ఇచ్చి తమ కోరుకున్న

కొత్తదనాన్ని, భార్య వద్ద అనుభవించని కొత్త సుఖాన్ని పొంది గుడిసెలోంచి ఉషారుగా బయటి కొచ్చాడు ఆనందరావు.

గడిసె వారగా నడుస్తున్న ఆనందరావు కాళ్ళు సంకెళ్ళు పడ్డట్టు ఒక్కసారి ఆగిపోయాయి.

గుడిసెలోంచి వినిపిస్తున్న మాటల్ని విని స్థాణువైపోయాడు. ఇక అడుగు ముందుకు పడ్లేదు—

"ఇంత పచ్చి బాలింతవి... కనీసం రెండు నెలలైనా గడవలేదు... అప్పుడే మన్నీపనికి తలపడ్తే నీ గతేమవుతుందే! చూడు అతని మోటు సరసానికి



పాలు చింది జాకెట్టు, రక్తస్రావంతో చీర ఎలా తడిసి ముద్దయి పోయాయో!" అంది ఓ ముసలి కంఠం.

"ఇది మామూలే కదమ్మా!" ఆ గొంతు ఇందాక చీకట్లో తనకు సుఖాన్నిచ్చిన ఆవిడదని క్షణంలో గుర్తించాడు ఆనందరావు. "పాడు కొంపలో పుట్టిన పాపానికి... నా శరీరాన్ని తాకట్టుపెట్టి సొమ్ముచేసుకొని తప్పతాగి... నన్నూ నా పిల్లల్ని గాలికి వొదిలేసే ఛండాలపు భర్తకు భార్య నయినందుకు శిక్షనమ్మా! ఇప్పటికి ఐదుగుర్ని కన్న నేను... కడుపుకు దిక్కులేక నా పచ్చి శరీరాన్ని పణంగా పెట్టి పిల్లల్ని పోషించడం పరిపాటేగా! ప్రతీ కాన్పుకు భగవంతుడు నాకు విధించే శిక్షనమ్మా... శిక్ష..." అంది ఆవిడ దుఃఖంతో

ఆ మాటలు వింటూనే నెత్తిన పిడుగు పడ్డట్టు ఆపాదమస్తకం కంపించిపోయాడు ఆనందరావు. మెదడులో బాంబు పేలినట్టు తలంతా దిమ్మెక్కిపోయి తల పట్టుకున్నాడు. మరో మాటవినే ఓపిక లేక గట్టిగా చెవులు మూసుకున్నాడు.

అయినా, అతని మస్తిష్కంలో తుఫాను చెలరేగి ఎన్నో ఆలోచనలు గజిబిజిగా ముళ్ళ తిరగసాగాయి.

ఛి... ఛీ.. నేనూ ఒక మనిషినేనా!? ఇంటిపట్టున ఒకే సంతానంతో చిక్కిశల్యమైన భార్య అందాన్ని ఈసడించుకొని... కొత్తదనాన్ని అన్వేషిస్తూ పాతిక రూపాయలు ఇచ్చి పచ్చి బాలింతతో, అందునా ఐదుగురు పిల్లల తల్లితో సుఖించాను!

నేను పొందినది సుఖమేనా!?

నేను ఆశించిన కొత్తదనం ఇదేనా!?

మగాడు ఎంతటి మృగప్రాయుడు! పసిపాప ఆకలిని తీర్చే చనుపాలతో నిండుగా, నిగనిగలాడే వక్షోజాలను చూసి, యవ్వనంతో ఉప్పొంగుతున్న బంగారు బంతులని భ్రమసి పోతాడు...

బాలింత తనంతో నీరుపట్టి పసిమి ఛాయతో నిండుగా అగుపించే దేహపుష్టిని చూసి, కామవాంఛతో బలిసిన కండబలమని కరిగిపోతాడు...

విచక్షణ కోల్పోయి పశుబలంతో ఆమెను ఆక్రమించుకొని కామ వాంఛ తీర్చుకుంటాడు...

హఠాత్తుగా ఆలోచనల నుండి తేరుకున్న ఆనందరావు క్షణమైనా నిలబడకుండ సిగ్గుతో తలవంచుకొని చక చక ముందుకు కదిలాడు.

అయినా, అతని హృదయాంతరాళ్లో...

ఇదా సంస్కారం!

ఇదా పురుష లక్షణం!!

ఇదా ఈ దేశ సంస్కృతి!!!

.... అన్న లజ్జా భావాలు తరంగితమవుతున్నాయి! ■